# అమరావతి అద్భుతంగా రూపుదిద్దుకోబోతుంది..

### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్..

**కడప కార్పొరేషన్, మే28 ప్రభాతవార్త:**



అమరావతి అద్భుతంగా రూపుదిద్దుకోబోతుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రిగా పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కేంద్రం నుంచి అనేక ప్రాజెక్ట్ లు సాధించుకుంటున్నామని చెప్పారు. కేంద్ర సాయంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. బుధవారం కడప గడపలో జరుగుతున్న మహానాడులో ప్రజలను ఉద్దేశించి కేంద్రమంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. రాయలసీమకు రూ.5 వేల కోట్లతో రెండు పారిశ్రామిక పార్కులు వస్తాయని వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రానికి సంబంధించిన రైల్వేలకు రూ.50 వేల కోట్లు రాబోతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 కోట్లతో జాతీయ ఉపాధి హామీ పనులతో పనులు జరుగుతున్నాయని మహానాడులో కేంద్రమంత్రి ప్రజలకు వివరించారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

వార్త

గురువారం 29 మే 2025


# తెలంగాణలో ముక్కోడు.. ఏపీలో తిక్కోడు పోయారు..

### టీటీడీ పాలకమండలి సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి..

**కడప కార్పొరేషన్, మే 28 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలాన్ని నమ్ముకుని ముందుకు సాగుతోందని, కార్యకర్తలే పార్టీకి ఇంధనమని టీటీడీ పాలకమండలి సభ్యుడు నన్నూరి నర్సి రెడ్డి అన్నారు. బుధవారం కడప మహానాడులో నన్నూరి నర్సి రెడ్డి మాట్లాడుతూ మా తెలంగాణలో మాకు ముక్కోడు, మీ ఏపీలో మీకు తిక్కోడు పోయారని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఢిల్లీ పురవీధుల్లో తగ్గుతున్న తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని గుర్తు చేశారు. సాంఘిక దురాచారాలను రూపుమాపి, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచారన్నారు. భారత పార్లమెంటులో టీడీపీకి కీలక భూమిక ఉందని నిరూపితమైందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.

# కడప గడపలో తెలుగు సంభరం...

- రెండవ రోజు మహానాడు సందడి
- ఆడ బిడ్డలపై తప్పుడు పోస్టులు పెడితే అదే చివరిరోజు అవుతుంది
- పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలి
- జూన్‌లో తల్లికి వందనం
- తెలుగు జాతి ఆరాధించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్
- రెండవ రోజు మహానాడులో సిఎం చంద్రబాబు



**కడప మే 28, ప్రభాతవార్త బ్యూరో:**

కడప గడపలో తెలుగు సంబరం అంబరాన్ని అంటుతోంది. రెండవ రోజు మహానాడు మరింత సందడి చేసింది. రాష్ట్రం నుంచి తరలి వచ్చిన పార్టీ శ్రేణులు కార్యకర్తలతో మహానాడు ప్రాంగణం కొత్త రూపు సంతరించుకొంది. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే సుప్రీమ్ అని, పార్టీకోసం వారి త్యాగాలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 43 సంవత్సరాలుగా పార్టీ జెండా రెపరెపలాడుతుందంటే అందుకు కారణం కార్యకర్తలేనని కొనియాడారు. వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. రెండవ రోజు మహానాడులో బాగంగా చంద్రబాబు ప్రసంగిస్తూ కొంత మంది కోవర్డులుగా ఉంటే ఇష్టారీతిలో హత్యా రాజకీయాలు చేస్తున్నారని అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబు హెచ్చరించారు. వలస పక్షులు వస్తాయి పోతుంటాయని నిజమైన కార్యకర్తలు శాశ్వితంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. మళ్ళీ జన్మంటు ఉంటే తెలుగుజాతి కోసం ఈ గడ్డపైనే పుడతానని పేర్కొన్నారు. 45 రోజుల్లో కోటికి పైగా సభ్యత్వం నమోదు చేసిన ఏకైక పార్టీ తమదేనన్నారు. పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నామని గత ఎన్నికల్లో 60 మంది యువకులు మొదటి సారి ఎమ్మెల్యేలుగా గెలిచారని వారిలో కొంత మంది మంత్రులయ్యారని తెలిపారు. ఆర్థికంగా రాజకీయంగా మహిళలు పురుషులకు సమానంగా ఎదగాలని సిఎం ఆకాక్షించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరరెడ్డి హత్య కేసు విషయంలో మా లాంటి నాయకులనే మోసం చేసే ప్రయత్నం చేశారని గొడ్డలిపోటుతో చనిపోతే గుండెపోటుతో చనిపోయినట్లు ప్రచారం చేసి అందరిలాగా నన్ను నమ్మించాలని వైసీపీ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. నేరస్తులు కనికట్టు మాయచేస్తారని కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్నదాతకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేసినట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టును, పోలవరం పూర్తి చేసి రాష్ట్రాన్ని సశ్యాశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. నిత్యం నేతలు ప్రజల్లో ఉండి వారితో సత్సంబంధాలు కొనసాగించి ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గెలిచే విధంగా ఉండాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ప్రజా అభిప్రాయాలకు అనుగుణంగా పాలన అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత తమదేనని 1996లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని 2024లో పూర్తి చేసి వారి పట్ల మా నిజాయితిని నిరూపించుకున్నామన్నారు. గతంలో దళితులపై వివక్ష ఉండేదని జస్టిస్ కన్నయ్య కమిషన్ వేసి వివక్షతను రూపుమాపి వారికి న్యాయం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు, మంత్రులు అనిత, రామ్‌ప్రసాదరెడ్డి, అచ్చం నాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, సవితమ్మ, టీజీ భరత్, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పలువురు నామినేటేడ్ చైర్మెన్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# దేశ రాజకీయాల్లో యుగ పురుషుడు ఎన్టీఆర్

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

**రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త**

దేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. దేశ సినీ రంగంలోనే కారణజన్ముడిగా పేరు ఉన్న ఏకైక నాయకుడు నందమూరి అని కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బుధవారం ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు తమ్ముళ్లతో కలిసి పూలమాల వేసి చమర్తి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. కారణజన్ముడు స్థాపించిన పార్టీ లో పని చెయ్యడం అదృష్టం అన్నారు. జోహార్ ఎన్టీఆర్ అనే నినాదం తెలుగుజాతి ఉన్నన్నాళ్ళు వినిపిస్తుందని, తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచవ్యాప్తంగా నిలిపేందుకు ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు ఎంతో మంది సామాన్య కార్యకర్తలను నాయకులుగా చేసిందని కొనియాడారు.అన్న ఆశీస్సులతో చంద్రబాబు సారథ్యంలో లోకేష్ ప్రోత్సాహంతో తామందరం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ఆంధ్రుల గౌరవానికి , రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. ఒక వ్యక్తి తలుచుకుంటే ఎంత ప్రభావితం చేయగలరో మహానేత ఎన్టీఆర్ ని చూసి తెలుసుకోవచ్చని అన్నారు. అటు సినిమా రంగంలో ఇటు రాజకీయ రంగంలో ఎన్టీఆర్ ని మించిన మహోన్నత వ్యక్తి మరొకరు లేరని, భారతరత్నతో ఆయనకు భారత ప్రభుత్వం గౌరవం అందించాలని ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు కోరారు. ఎగువ బసినాయుడు గారి పల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమం లో కృష్ణాజిల్లా మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, టిడిపి ముఖ్య నాయకులు డాక్టర్ నవీన్,ఎస్వి రమణ,టి సంజీవరావు, గన్నే సుబ్బనరశయ్యనాయుడు, బాపనయ్య నాయుడు, టి లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు నాయుడు, మను బోలు వెంకటసుబ్బయ్య, గండికోట గుల్జార్ భాష ఎస్. సిరాజుద్దీన్, కార్యక ర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



తారక రామారావు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జగన్మోహన్ రాజు, పార్టీ నాయకులు









# ఎమ్మెల్యేకి అసమ్మతి సెగ..

**కడప కార్పొరేషన్, మే28 ప్రభాతవార్త:**



ఓ పక్క కడపలో మహానాడు జరుగుతుంటే మరోపక్క చిప్పగిరి మీనాక్షి సెల్ టవర్ పైకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం టిడిపి నాయకులను విస్మయానికి గురిచేసింది. బుధవారం కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సెల్ టవర్ ను టిడిపి సీనియర్ నాయకురాలు చిప్పగిరి మీనాక్షి ఎక్కింది. టిడిపిలో అన్యాయం జరిగిందంటూ.. 20 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న గుర్తింపు లేదని, మహానాడుకు ఆహ్వానం లేదని..పార్టీ కార్యక్రమాలకు ఖర్చు చేసి నష్టపోయాయని, కడప ఎమ్మెల్యే తీరు సరిగా లేదని, నన్ను ఏమాత్రం పట్టించుకోలేదని, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లను కలవకుండా అడ్డుపడుతున్నారంటూ ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. ప్రజలందరూ గుమికూడారు. దాదాపు రెండు గంటలు పాటు సెల్ టవర్ పైనే ఉండిపోయింది. టవర్ నుంచి కిందికి దిగాలని మీనాక్షిని పోలీసులు, అధికారులు రిక్వెస్ట్ చేసుకున్నారు. వన్ టౌన్ పోలీసులు, ఫైర్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సహాయంతో టిడిపి నాయకురాలు ఎట్టికేలకు చిప్పగిరి మీనాక్షి క్షేమంగా కిందకు దిగడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తర్వాత 108 వాహనంలో రిమ్స్ ఆసుపత్రికి ఆమెను తరలించారు.

### మహానాడు ఆఖరి రోజుకు పక్కగా

# బస్సులు ఏర్పాటు సర్వం సిద్ధం



**కడప మే 28, ప్రభాతవార్త బ్యూరో:**

రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. సబ్ కలెక్టర్ అతిధి సింగ్, మంత్రి పి.నారాయణతో సమావేశమైన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి. తెలుగుదేశం మహానాడు 2025 లో భాగంగా చివరి రోజైన బుధవారం నిర్వహించే బహిరంగ సభకు ఐదు లక్షల మంది వరకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి కడపకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని, కార్యక్రమం అనంతరం అందరినీ సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కడప నారాయణ స్కూల్‌లో సబ్‌కలెక్టర్, మంత్రి పి.నారాయణ సమీక్ష నిర్వహించారు.




## యోగాతో మానసికల్లాసం



లక్కిరెడ్డిపల్లె , మే 28 ప్రభాతవార్త

యోగాతో మానసికోలాసం కలుగుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో ఉషారాణి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆదేశాల మేరకు ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో కలిసి ఏవో కార్యక్రమాన్ని నిరంత ప్రక్రియగా చేస్తున్నామన్నారు. యోగ సాధన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ప్రతిరోజు యోగా కార్యక్రమాన్ని అలవర్చుకుని ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి ఒక్కరు కూడా ప్రయత్నం చేయాలన్నారు. ధ్యానం, ప్రాణాయం చేపట్టడం ద్వారా మనసు ప్రశాంతత నిశ్చల స్థితిలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలలో తప్పిదాలను సవరించాలి

ఎడ్యుకేషన్ మే 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బదిలీలు ఒక ప్రహసనం లాగా మారాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం నాడు విద్యాశాఖాధికారి షేక్ శంషుద్దీన్ ను కలిసి బదిలీలకు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులకు ఆన్లైన్ లో జరిగిన తప్పిదాలను సవరించాలని వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వీస్ పాయింట్ల కేటాయింపులోను, పాత, కొత్త స్టేషన్ల పాయింట్లు నమోదు చేసుకోవడంలో ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా పాయింట్లు కేటాయింపు జరుగుతున్నాయని, రెండు డీఎస్సీ ల ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని దానిని పూర్తిగా సవరించాలని కోరారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకువచ్చి ఇచ్చిన షెడ్యూల్ కన్నా ముందే బదిలీల అప్లికేషన్లు ఆన్లైన్లో సబ్మిట్ చేయించారని అయితే అప్లికేషన్ల లో దొర్లిన తప్పిదాలను సవరించడంలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టుల కేటాయింపులోను రోజుకొక మార్గదర్శకాలతో గందరగోళం సృష్టించడం సబబు కాదని వాటిని ఎస్జిటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయాలని తెలిపారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వులు మేరకు భాషా ఉపాధ్యాయులందరికీ వెంటనే ప్రమోషన్లు కల్పించి వారికి శాశ్వత స్థానాలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహమ్మద్ కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, ప్రకాష్ బాబు, గురు మోహన్, మహబూబ్ భాష, గణేష్ బాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలతోనే భూగర్భ జలాల పెంపు

తంబళ్లపల్లె మే 28 ప్రభాతవార్త ః



ఉపాధి హామీ చేపట్టిన కరువు పనులలో ఇంకుడు గుంతల తవ్వకంతో భవిష్యత్తులో భూగర్భ జలాల పెంపొందుతాయని ఇచ్చిన టార్గెట్లు పూర్తి చేయాలని డ్వామా ఏపీ డి నందకుమార్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇంకుడు గుంత ల తవ్వకం పనులను పరిశీలించి సంతృప్తి చెంది ముఖ్యంగా పండ్లతోటల లో ఇంకుడు గుంతలు తవ్వకం బాగుందని ఇందుకు ప్రోత్సహిస్తున్న ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్ తోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ను కొనియాడారు. అనంతరం జరిగిన ఉపాధి సమీక్ష సమావేశంలో తంబళ్లపల్లెలో జరుగుతున్న ఇంకుడు గుంతల తవ్వకాలను ఆదర్శంగా తీసుకొని నిర్దేశిత లక్ష్యాలను నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో టి ఏ లు పుష్పకుమారి, సుజాత, బాలగంగాధర్, భూదేవి క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ఆకర్షణీయంగా మహానాడు రంగోలి చిత్రీకరణ

సిద్దవటం మే 28 ప్రభాతవార్త ః




కడపలోని మహానాడు వేదిక ముందు పార్ట్ టైం చిత్రకళా ఉపాధ్యాయులు చిత్రీకరించిన మహానాడు 2025 (రంగోలి)చిత్రం చూ ప్రరును ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్, డీఈవో, సమగ్ర శిక్షా ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు కడపలోని సమగ్ర శిక్షా కింద జిల్లాలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న పలువురు పార్ట్ టైం చిత్రకళా ఉపాధ్యాయులు మహానాడులో విధులు నిర్వర్తించారు. ఈ మేరకు మహానాడు వేదిక ఎదుట మహానాడు2025 రంగోలి చిత్రాన్ని ఉప్పు, రంగుల పొడితో ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించి సుందరంగా చిత్రీకరించారు. రాత్రివేళ సుమారు 7 గంటల పాటు శ్రమించి ఆదర్శనీయంగా తీర్చిదిద్దారు. ఈ చిత్రం తెదేపా ముఖ్య నాయకులను, నేతలను ఎంతో ఆకర్షించడంతో వారు పార్ట్ టైం చిత్రకళా ఉపాధ్యాయుల కళా నైపుణ్యాన్ని అభినందించారు.

## యోగాంధ్ర పాల్గొనండి ఆరోగ్యంగా ఉండండి

పుల్లంపేట ; మే 28 ప్రభాతవార్త



యోగాంధ్రలో పాల్గొనండి ఆరోగ్యంగా ఉండండి అంటూ పుల్లంపేట మండల వైద్యాధికారి సానే శేఖర్ బుధవారం యోగాసనాల కార్యక్రమంలో పిలుపునిచ్చారు. పుల్లంపేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయ అధికారులు సిబ్బంది కలసి ర్యాలీ కార్యక్రమాన్ని పురవీధులలో నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ యోగా కార్యక్రమం ఈనెల 21 నుంచి జూన్ నెల 21వ తేదీ వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు ఈ యాప్ను రిజిస్టర్చేయించుకోవాలని, యోగ వ్యాయామాలతో 145 వ్యాధులకు వీడ్కోలు చెప్పవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మరో వైద్యాధికారి మనోజ్ చంద్ర సి హెచ్ ఓ రాజా, ఎంపీడీవో కార్యాలయం శ్రీధర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ల నిర్మల, జయలక్ష్మి, మణెమ్మ, సూపర్వైజర్లు మనోహర్ అమ్మ, ఏఎన్ఎంలు, పి హెచ్ ఎంమహేష్, సుబ్బారెడ్డి శరత్ చంద్ర రాజు, వివిధశాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గాలివీడు, మే 28(ప్రభాతవార్త):



సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన చక్కని మార్గమని ఎంపీడీఓ జవహర్బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల విద్యాధికారి-2 శ్రీనివాసులు ట్రైనర్లతో కలిసి యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగాసనాలు ఒక భాగం కావాలని, ఆరోగ్యంగా జీవించేందుకు యోగాసనాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సిబ్బంది, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభకు పదును పెట్టేందుకే మోడల్ డీఎస్సీ.

బద్వేలు అర్బన్ మే 28 : ప్రభాతవార్త :



డీఎస్సీ అభ్యర్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించడంతోపాటు, పరీక్షల పట్ల ఉండే భయాన్ని పోగొట్టేందుకు మోడల్ డీఎస్సీ ఎంతగానో ఉపయోగపడుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బద్వేలులోని గౌతమ్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ పరీక్షకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో డీఎస్సీ పరీక్షలు జరగనున్న సందర్భంలో డీఎస్సీ పరీక్షల పట్ల అవగాహన కల్పించేందుకు, డీఎస్సీ అభ్యర్థులకు ఒత్తిడిని తగ్గించేందుకు డివైఎఫ్ఐ మోడల్ పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. డీఎస్సీ పోటీలో నెగ్గి ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన తర్వాత ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు, పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ డివైఎఫ్ఐ గతంలో కూడా పలు పోటీ పరీక్షల సందర్భంగా ఇలాంటి మోడల్ పరీక్షలను నిర్వహించిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ, అధ్యాపకుడు, ఎన్నో పోటీ పరీక్షలకు మెటీరియల్ రూపొందించిన డాక్టర్. కె.ఎస్.లక్ష్మణరావుచే తయారు చేయించిన ప్రశ్నపత్రాన్ని మోడల్ పరీక్ష గాని నిర్వహించడం అభినందనీయమన్నారు. డివైఎఫ్ఐ యువజన సంఘం నిరుద్యోగ సమస్యలు పరిష్కారానికి పోరాటాలే కాకుండా ఇలాంటి మోడల్ టెస్టులు నిర్వహించి నిరుద్యోగ యువకులను ప్రోత్సహించడం మంచి పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె మస్తాన్ షరీఫ్ ఎస్.కె.ఆదిల్ పట్టణ, ఉపాధ్యక్షులు ఎస్.ప్రవీణ్ కుమార్, సి.సుధాకర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను రైస్ మిల్లర్లను ఆదుకోండి

ప్రొద్దుటూరు మే 28 ప్రభాతవార్త



రాయలసీమలో అత్యధికంగా పండించే సన్నబియ్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను రైస్ మిల్లర్లను ఆదుకోవాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు కందుల మునిరెడ్డి ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో చౌక దుకాణాలకు సరఫరా చేసే దొడ్డు బియ్యం పంట లేదని కేవలం రైతులు సన్నబియ్యాన్ని మాత్రమే పండిస్తున్నారని తెలిపారు. ఈ సన్న బియ్యం సిఎంఆర్ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో రైతులు అలాగే రైస్ మిల్లర్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున కూటమి ప్రభుత్వం చొరవ చూపి సీఎంఆర్ ద్వారా కొనుగోలు చేసి నేరుగా చౌక దుకాణాలకు సరఫరా చేస్తే అటు రైతులను రైసు మిల్లర్స్ ను ఆదుకోవడమే కాకుండా ప్రజలకు సన్న బియ్యాన్ని అందించిన వారవుతారని అన్నారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, కోశాధికారి బొగ్గరపు వెంకటేశ్వర్లు రైస్ మిల్ ఓనర్స్ వెంకటసుబ్బారెడ్డి నారు బోయిన రవికుమార్ జయరామిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

గాలివీడు, మే 28(ప్రభాతవార్త):



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ జవహర్ బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ జాబీర్అహమ్మద్, జూనియర్ అసిస్టెంట్ ఇంద్రనాథరెడ్డి, ఏపీఓలు హరిప్రసాద్, రామచంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానాడుకు కదిలిన మండల నాయకులు

సంబేపల్లి మే 28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ 41వ మహానాడు ను ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడుకు సంబేపల్లి మండలంలోని మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి ఆధ్వర్యంలో మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ మల్లి విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ మండల టిడిపి అధ్యక్షుడు చిన్న రెడ్డి యాదవ్ భాస్కర్ రెడ్డి నాగార్జున రెడ్డి రాజారెడ్డి పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు రెండోరోజు తరలి వెళ్లారు మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని యువ నాయకులు మంత్రిలోకేష్ బాబు ప్రసంగాన్ని ఎంతో శ్రద్ధగా విన్నారు బడుగా బలహీన వర్గాల కోసమే నందమూరి తారక రామారావు టిడిపిని స్థాపించారన్నారు కార్యకర్తలు అభిమానులు నాయకులు సహకారంతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు 29వ తేదీ జరిగే మహానాడు ను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## అర్హత కలిగిన రైతులకు అన్నదాత సుఖీభవ

ముద్దనూరు, మే 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే డబ్బులను విడుదల చేస్తుందని బుధవారం నాడు ఏవో వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. మండలానికి సంబంధించి10046 మంది రైతులు ఉండగా 9819 మంది రైతుల వివరాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు పేర్కొన్నారు. 87 మంది రైతుల వివరాలు సక్రమంగా లేనందువల్ల తహశీల్దార్ లాగిన్ కు వేరిఫికేషన్ కొరకు పంపడం జరిగిందని వివరించారు. క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని రైతులకు చేరవేసేలా సిబ్బంది పని చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ ఘాట్ లో ఘన నివాళులు

చిన్నమండెం మే 28 ప్రభాత వార్త :

యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, "అన్న నందమూరి తారక రామారావు102వ జయంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ దగ్గర చిన్నమండెం మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్ ఖాన్. ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఆయన. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా. ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే.. "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే. అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు.



## మహానాడులో కురబలకోట మండల నాయకులు

కురబలకోట మే 28 ప్రభాతవార్త



కడపలో జరుగుతున్న మహానాడుకు కురబలకోట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ మహానాడుకు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. మహానాడులో ఉన్న టిడిపి నాయకులను కలసి ముచ్చటించారు. కురబలకోట నాయకులు జంగా రాఘవరెడ్డి, మోహన్ రెడ్డి, షేక్ అయూబ్, శ్రీనాథ్ రెడ్డి ముస్తఫా తిమ్మ రాయుడు వై జి సురేంద్ర, సర్పంచ్ అమరావతి అమ్మ వెంకటరమణారెడ్డి గడ్డం నరసింహులు వెంకటరమణ, రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్, ఎల్లారెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగ దైనందిన జీవితంలో భాగం కావాలి



రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త

యోగ ప్రతి ఒక్క ఇంట్లో జీవితంలో ఒక భాగం కావాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులు, ఎంపీడీవో వరప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం యోగ తో ఆరోగ్య ఆంధ్ర రాజంపేటలో ఘనంగా జరిగింది. రాజంపేట పురపాలక సంఘం పరిధిలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద నిర్వహించిన యోగా అవగాహన కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించారు. అలాగే తాసిల్దార్ ,ఎంపీడీవో ఆధ్వర్యంలో అన్నమయ్య పార్క్ వద్ద యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమం భాగంగా, బంగ్లా వద్ద నిర్వహించిన యోగా శిబిరంలో నిపుణుల నేతృత్వంలో వివిధ యోగా ఆసనాలు, శ్వాసాభ్యాసాలు నిర్వహించగా, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, "యోగాంధ్ర - మన ఆంధ్ర" అనే నినాదాలతో ప్రజల్లో యోగా యొక్క ప్రాధాన్యతను వివరించారు. బస్టాండ్ వద్ద మానవహారంగా నిలిచిన పాల్గొన్నవారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ,ప్రజలు పాల్గొన్నారు.

## ఉనికి కోసమే టిడిపి మహానాడు పై రాచమల్లు విమర్శలు

### టిడిపి మాజీ ఇంచార్జ్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు మే 28 ప్రభాతవార్త




నియోజకవర్గంలో కేవలం ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కడపలో నిర్వహిస్తున్న టిడిపి మహానాడు పై విమర్శలు చేస్తున్నారని టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు చేసిన విమర్శలపై ఆయన ఘాటుగా స్పందించారు. కడపలో జరిగే మహానాడు సందర్భంగా అలంకానిపల్లె కూడలిలోని వైయస్సార్ విగ్రహం చుట్టూ టిడిపి జెండాలు కట్టడంపై రాచమల్లు చేసిన విమర్శలను ఆయన తప్పుపట్టారు. ఏ రాజకీయ పార్టీ అయినా సభలు సమావేశాలు నిర్వహించే సమయంలో పార్టీ జెండాలు కట్టుకుంటారని, గతంలో స్థానిక గవిని సర్కిల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలు కట్టిన సంగతిని ఆయన గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్ చేపట్టిన గత యువగలం పాదయాత్ర నేపథ్యంలో ప్రతి చోట వైసిపి ఫ్లెక్సీలు కట్టి చేసిన అరాచకాలు మర్చిపోయావా అని ప్రశ్నించారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడే అరాచకాలకు తాను భయపడలేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే నేరుగా టిడిపి నాయకుల ఇళ్లకే వైసీపీ జెండా కడతానన్న రాచమల్లు వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తాను బ్రతికుండగా టిడిపి జెండా ఎగరనీయనన్న రాచమల్లు ప్రగల్బాలు గుర్తు చేశారు. అదే రాచమల్లును ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు చిత్తుగా ఓడించి శాశ్వతంగా మాజీలు చేశారని ఎద్దేవా చేశారు. టిడిపి జెండా పట్టుకుని నేనొక్కడినే వచ్చి రాచమల్లు ఇంటి గేటుకు కట్టి వస్తానని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఆవుల దస్తగిరయ్య భరత్ రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో యన్. టి.ఆర్ జయంతి వేడుకలు



బద్వేల్ అర్బన్, మే 28, ప్రభాత వార్త

పట్టణంలోని పురపాలక కార్యాలయం నందు యన్.టి.ఆర్.జయంతి సందర్భంగా మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ ను కలిసిన పోలిరెడ్డి బ్రదర్స్



బద్వేలు అర్బన్, మే 28, ప్రభాత వార్త

బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధ ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లిగూడెంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి బద్వేల్ జెడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి, సీనియర్ నాయకులు పెద్ద పోలిరెడ్డిలతో పాటు మాజీ మండల అధ్యక్షులు అంబవరం వెంకటేశ్వర్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి మరియు పుట్టాయపల్లి సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి తదితరులు కలిశారు. బద్వేల్ మండల సమస్యలను గురించి విన్నవించడం జరిగినది. అలాగే కూటమి ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగడంలేదని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## అతిధి జూనియర్ లెక్చరర్ పోస్టులకు ఆహ్వానం

కె.వి పల్లి మే 28 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కంభంవారి పల్లి మండలంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో పూర్తి తాత్కాలిక ప్రాతిపదికన ఇంగ్లీషు, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు ఆయా సబ్జెక్టులందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ కలిగి 50 మార్కులు సాధించి ఉండాలి. పూర్తి చేసిన దరఖాస్తులు లేదా బయోడేటాను జూన్ 10వ తేదీ లోపల కళాశాల ఆఫీస్ నందు సమర్పించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నకేశవులు ఒక ప్రకటనలో కోరారు. అతిథి లెక్చరర్స్ కు నెలకు 18 వేల రూపాయలు ఇవ్వబడును. బోధనలో నైపుణ్యం, అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. సందేహాలకు 8712625076 ఫోన్ నంబరును సంప్రదించవచ్చును.

## సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎఫ్.ఎల్.ఎన్ పై శిక్షణ

కె.వి పల్లి మే 28 ప్రభాతవార్త:



సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు జూన్ 3 నుంచి 6 రోజుల పాటు నిర్వహించనున్న "ఫౌండేషన్ ఆఫ్ లిటరసీ అండ్ న్యూమరసి" శిక్షణా కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని సర్వ శిక్ష అభియాన్ ప్రతినిధులు తెలిపారు. పీలేరులో ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఎంపిక చేసిన శ్రీభువన విద్యాలయాన్ని బుధవారం ఎస్ఎస్ఏ బృందం పరిశీలించింది. శిక్షణ కేంద్రంగా ఎంపికైన విద్యాలయంలో ఉపాధ్యాయుల శిక్షణ కోసం తగన సౌకర్యాలు, తరగతి గదుల ఏర్పాట్లు, పాఠ్యవిషయాలను అభ్యసించేందుకు సరైన వాతావరణం కల్పించబడిందా లేదా అనే కోణంలో బృందం సమగ్ర పరిశీలన చేసింది. శిక్షణ పొందే ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయన్న విషయాన్ని వారు స్పష్టం చేశారు. జిల్లాలోని నాలుగు ప్రధాన డివిజన్లైన పీలేరు, మదనపల్లి, రాయచోటి, రాజంపేట కేంద్రాల్లో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ప్రతినిధులు చాణిక్య రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపాల్ గుణ లక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యోగంధ్ర శిక్షణా కార్యక్రమం



కేవీపల్లె , మే 28 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగంధ్ర శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నరేంద్రకుమార్. ఎంపీడీవో సుధాకర్ అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో యెగా యోగంధ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగతో శారీరక మానసికోల్లాసం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం అలవర్చుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగులు ఒత్తిడికి లోను కాకుండా. ప్రశాంతంగా విధి నిర్వహణ చేయుటకు యోగ దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన నాయకులు,



మైదుకూరు, మే 28, ప్రభాతవార్త:

నియోజకవర్గం నుండి మైదుకూరు తెలుగు తమ్ముళ్లు మహానాడుకు తరలి వెళ్లారు. కడప మహానాడు ఈ నెల 27, 28, 29, తేదీలో జరుగుతున్న కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ప్రతి గ్రామం నుండి మహానాడుకు తెలుగుదేశం జెండాతో వెళ్లి అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహానాడుకు ఎన్టీఆర్ అభిమానులు, పార్టీ పై అభిమానం, జెండాను మోస్తూ ఎప్పటికీ అభిమానాన్ని చాటుతూ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు తరలి వెళ్లి వస్తున్నారు.

## ఘనంగా తారక రామారావు జయంతి వేడుకలు

రామసముద్రం మే 28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ మాజీ వ్యవస్థపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను బుదవారం ఘనంగా మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఎన్ టి ఆర్ జయంతి వేడుకల్లో భాగంగా ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు, అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏన్నో సంక్షేమ పథకాలు కల్పించిన ఘనత ఆ మహనీయుకునికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా ఎన్ టి ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విజయ్ గౌడ్, ఆన్సర్ బాషా, హోటల్ నారాయణస్వామి, గణేష్ పూజారి గంగప్ప, షమ్ము బండ్ల జనార్ధన, ఎరువుల చెంగారెడ్డి, వాల్మీకి కిట్ట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చెంబకూరు మేజర్ పంచాయతీలో ఘనంగా ఎన్ టి ఆర్ జయంతి వేడుకలు ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించి నాయకులకు, కార్యకర్తలకు స్వీట్ లు స్వీట్ లు పచ్చి పెట్టారు ఈ కార్యక్రమంలో వికాస్ స్వామి, రంగాని వెంకటేష్, కోవాకృష్ణ, టేకు పల్లె రమణ, రాంమూర్తి, కైకల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్

పులివెందుల, మే28, ప్రభాత వార్త:



పులివెందులలో టీడీపీ జెండాలను వైయస్సార్సీపి కార్యకర్తలు తొలగించిన ఘటన పై బుధవారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి స్పందించారు. పులివెందులలో ఎక్కడ చూసినా వైస్సార్ విగ్రహాలే ఉన్నాయి మేము ఎక్కడ కూడా వైస్సార్ విగ్రహానికి పార్టీ జెండాలు కట్టలేదని తెలిపారు. మేము కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదనీ మీరు కక్షసాధింపు చర్యలు చేపడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైసీపీ నాయకులను హెచ్చరించారు. వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి అని రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. మాకు వైస్సార్ మీద గౌరవం ఉంది మీకు నిజంగా వైస్సార్ మీద గౌరవం ఉంటే వైస్సార్ తమ్ముడు వివేకానంద రెడ్డి ని చంపిన నాయకుల కాలర్ పట్టుకోవాలన్నారు. కడప మహానాడుకు అనంతపురం ,సత్య సాయి జిల్లాల నుంచి పులివెందుల మీదుగా వచ్చే మా కార్యకర్తల కోసం మార్గం తెలిసేలా అలాగే వారి కోసం మేము భోజన సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటుంటే మీరు రెచ్చేగొట్టేలా వ్యవహరుస్తున్నారని మండిపడ్డారు. మమ్మల్ని రెచ్చగొడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష

దువ్వూరు, మే 28, ప్రభాతవార్త:



స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్లో బుధవారం మండలంలో జరగుతున్న ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇంచార్జ్ ఎంపీడీఓ హరికృష్ణ, ఏపీఓ లక్ష్మి నారాయణలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శ్రామికులకు సరాసరి వేతనం వచ్చే విధంగా చూడవలసిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందన్నారు. 23 గ్రామపంచాతీలలో ఉపాధి శ్రామికుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ సమీక్షలో పండ్ల తోటల ప్రోత్సాహకాలు, ఇంటి వద్దనే ఇంకుడు గుంతలు, ఫారంఫండ్స్ తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పంచాయతీల వారీగా పనుల వివరాలు, పనిచేసే శ్రామికుల సంఖ్యను ఆరా తీశారు. ఈ సమీక్షలో ఈసి ప్రియాంక, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడులో మదనపల్లె జిల్లా ప్రకటించాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మాట నిలబెట్టుకోవాలి




**మదనపల్లి క్రైమ్, మే 25 ప్రభాతవార్త.**

కడపలో జరుగుతున్న మహానాడులో "మదనపల్లె జిల్లా"ను ప్రకటించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ డిమాండ్ చేశారు. మదనపల్లె జిల్లా సాధన సమితి స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఈసందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం మదనపల్లెలో నిర్వహించిన మినీ మహానాడులో తెదేపా జాతీయ అధ్యక్షుడి హోదాలోను, ఎన్నకల సందర్భంగా బెంగళూరు బస్టాండ్ లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలోనూ చంద్రబాబునాయుడు మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వం మదనపల్లెకు అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి రాగానే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేసే బాధ్యత నాది అని బహిరంగ హామీ ఇచ్చారు. అదేవిదంగా యువగళం పాదయాత్ర సందర్భంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో నారా లోకేష్ రొంపిచెర్ల, మదనపల్లె సభల్లో మాట్లాడుతూ, తాము అధికారం చేపట్టిన మొదటి ఆరు నెలలలోనే మదనపల్లె, పుంగనూరు, పీలేరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలను కలిపి మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని, పుణ్యభూమి మదనపల్లె జిల్లా కేంద్రంగా ఉంటుందని ప్రకటించారు. అయితే వీరు అధికారం చేపట్టి ఏడాది దాటిపోయినా ఇప్పటికీ మదనపల్లె జిల్లా ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లె జిల్లా కోసం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో 633 రోజులు నిరవధిక ఆందోళన చేసినా, జిల్లా కలెక్టర్ కు 2826 వినతులు సమర్పించినా గత ప్రభుత్వం స్పందించక పోగా, తమపై విచ్చలవిడిగా కేసులు నమోదు చేసి, వేధింపులకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మహానాడులోనైనా మదనపల్లె జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేసి, మదనపల్లె ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మదనపల్లె జిల్లా సాధన సమితి నాయకులు ముత్యాల మోహన్, టి.ఎ. పీర్ బాషా, కోనేటి దివాకర్ రావు, బురుజు రెడ్డిప్రసాద్, గంగాధర్, రవిశంకర్, బి.నరసింహులు, కిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**ముద్దనూరు, మే 28, ప్రభాతవార్త:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వజయంతి సందర్భంగా బుధవారం నాడు ముద్దనూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోఎంపిడివో ముకుందరెడ్డి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ మన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈవో నరసింహులు మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## యోగా సాధనతో ఆయుష్షు పెంచుకోవాలి



**మదనపల్లి, మే 28 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు జీవితంలో యోగ సాధనను అలవర్చుకొని ఆయుష్షు పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషలు పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక బీటి కళాశాల మైదానంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 5వేల మందితో నిర్వహించిన మెగా యోగా కార్యక్రమ అనంతరం ఏర్పాటుచేసిన ర్యాలీని స్థానిక శాసనసభ్యులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ బీటి కళాశాల మైదానం నుండి సత్సంగం ఆశ్రమం మీదుగా చిప్పిలి గ్రౌండ్ వరకు యోగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు పట్టణంలో భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించారు. ఇందులో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్, సబ్ డీఎఫ్ఓ సుబ్బరాజు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, వివిధ శాఖల జిల్లా అధికారులు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు, హెల్పర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, విద్యార్థులు, డిఆర్డిఏ, వెలుగు మహిళా సంఘ సభ్యులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రుతుక్రమం ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవం



**బద్వేల్, మే 27 ప్రభాతవార్త**

మండలం తొట్టిగరిపల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వనంపుల సచివాలయం నంది పల్లె నందు రుతుక్రమము ఆరోగ్యము పరిశుభ్రత దినోత్సవం ప్రతి సంవత్సరం మే నెల 28వ తేదీన జరుపుకుని సందర్భంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగరిపల్లె వారు మాట్లాడుతూ ముఖ్యంగా బహిష్ట సమయంలోను పరిశుభ్రంగా ఉండి బ్యాక్టీరియర్లు మరియు వైరస్ ద్వారా వ్యాధిని పడకుండా కాపాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నది, ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటెడ్ బి వెంగయ్య పాల్గొని ప్రజలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు రుతు చక్రం గురించి మరియు బహిష్ట సమయంలో తీసుకుని జాగ్రత్తలు సానిటరీ నాప్కిన్స్ యొక్క ప్రాముఖ్యతను గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జై వినయ్ కుమార్ హెల్త్ ఎడ్యుకేషన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం ఎంసి రమాదేవి సచివాలయ సిబ్బంది అంగనవాడి టీచర్ ఆశా కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# దైనం దిన జీవితంలో యోగా భాగం కావాలి

**మదనపల్లి, మే 28 ప్రభాతవార్త**






యోగాసనాలు చేస్తున్న కలెక్టర్ ఇతర అధికారులు, యోగాసనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే.

ఆరోగ్య పరిరక్షణను పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరి దైనం దిన జీవితంలో యోగా భాగం కావాలని ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు. బుధవారం స్థానిక బీటి కళాశాల మైదానంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో 5వేల మందితో ఏర్పాటుచేసిన యోగాంధ్ర మెగా యోగ ఆసనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అందరితో సామూహికంగా యోగ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితం ఏర్పడాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. మదనపల్లి పట్టణంలో ఇంత ఆహ్లాదకరంగా యోగా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మెగా స్వరూప్, జిల్లా యంత్రాంగం బృందానికి అందరికీ ముందుగా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు ఆరోగ్య రీత్యా ప్రజలందరూ యోగాను సాధన చేయడం ఎంతో అవసరం. మనదేశంలో మధుమేహవ్యాధి వెంటాడుతోంది. అది వచ్చాక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. శరీరంలోని వ్యవస్థలు సక్రమంగా పనిచేయవు. మనిషికి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ ఒక యాపిల్ తీసుకుంటే డాక్టర్ కు దూరంగా ఉంటారని మా చిన్నప్పుడు టీచర్లు, వైద్యులు చెప్పే వారన్నారు. నేటి ఆధునిక కాలంలో ఉన్న ఆహారపు అలవాట్లకు ప్రతి ఒక్కరికి ఏదో ఒక కరికులం ఆక్టివిటీ తప్పనిసరిగా ఉండాలి. యోగ సాధన చేయడం, వాకింగ్ చేయడం, షటిల్, టెన్నిస్, ఫుట్బాల్ తదితర ఏదో ఒక క్రీడ ఆడడం ముఖ్యం. యోగా వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని, ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదన్నారు. కోవిడ్ సమయంలో కరోనాతో భయంతో చాలామంది చనిపోయారని గుర్తు చేశారు. పట్టణంలోని మహిళలందరూ కూడా మదనపల్లిలో ఉన్న 4, 5 మైదానాలలో ప్రతిరోజు ఉదయం వాకింగ్ లేదా యోగ సాధన చేయాలన్నారు. మహిళలకు ఏదైనా అభద్రతాభావం ఉంటే సెక్యూరిటీగా పోలీసు వారితో రక్షణ కూడా ఏర్పాటు చేస్తామని, వారికి ప్రత్యేకంగా మైదానం కూడా కేటాయిస్తామన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యేచే పాలాభిషేకం



**మదనపల్లి మే 28 ప్రభాతవార్త**

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా బుధవారం ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే షాజహాన్ భాష పాలాభిషేకం చేశారు. ఎన్టీఆర్ సర్కిల్ కు ఎమ్మెల్యే తన అనుచరులతో భారీగా తరలివచ్చి పాలాభిషేకం చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు . ఎన్టీఆర్ అమర్హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారిధ్యంలో రాష్ట్రం అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. పేదల సంక్షేమ కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే తన అనుచరులతో భారీగా మహానాడుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఏ మస్తాన్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్, డాన్స్ రెడ్డప్ప ఎర్రబల్లివెంకటరమణారెడ్డి , జెసిబి వేణు జెసిబి మధు చంద్రాయుడు, జీవి నాయుడు, రాధా పులి మహాలక్ష్మి రంగస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాలకు అడ్డగా పెనగలూరు మండలం

**పెనగలూరు మే 27 ప్రభాతవార్త**




తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెనగలూరు మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టి కార్యాలయాన్ని ముట్టడింపు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. పెనగలూరు మండల కార్యదర్శి గానిగిపెంట ఆదినారాయణ. హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అన్ని మండలాల్లో కూడా ప్రభుత్వ బంజరు భూములను భూకబ్జాదారులు రాత్రికి రాత్రి కబ్జా చేసి లక్షల కోట్ల రూపాయలు దోసుకుంటూ ఉండగా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. నల్లపురెడ్డిపల్లి సర్వేనెంబర్ 1131లో 30 ఎకరాలు మరియు 1070 లో 1500 ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాకు గురై రాత్రికి రాత్రి కబ్జాదారులు దోచుకుంటూ ఉండగా అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. తాసిల్దార్ అమరేశ్వరి స్పందించి సదర భూములు సర్వే చేసి ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఈ లక్ష్మీనారాయణ. కార్యవర్గ సభ్యులు. ఆర్ శంకరయ్య. ఎస్ ఓబులేసు. డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు ఎల్ శివశంకర్. కె వెంకటరమణ. ఎం ఓబయ్య. ఎం నరసింహులు. ఈశ్వరయ్య. లక్ష్మీదేవి. పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీకొని డ్రైవర్‌కు గాయాలు

**ముద్దనూరు, మే 28, ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలోని కడప తాడిపత్రి నాలుగు రోడ్ల కూడలి సమీపంలో బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న లారీ ట్యాంకర్ ను ఐరన్ మట్టిలోడుతో వస్తున్న లారీ డ్రైవర్ ప్రమాదవశాత్తు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. స్థానిక వివరాల మేరకు అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన సీతారామిరెడ్డి కర్నాటక రాష్ట్రం హోస్పేట నుంచి ఐరన్ మట్టిలోడుతో కడప వైపు వెళుతున్న సమయంలో ఆగి ఉన్న లారీ ట్యాంకర్ ను ఢీకొన్నట్లు తెలిపారు. డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడంతో హుటాహుటిన పట్టణంలో ప్రైవేట్ వైద్యశాల తరలించి చికిత్స సేవలందించినట్లు పేర్కొన్నారు.

## తెలుగు జాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ యుగపురుషుడు



**తంబళ్లపల్లె మే 28 ప్రభాతవార్త ః**

తెలుగు జాతి ముద్దుబిడ్డ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు కలియుగ యుగపురుషుడని మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి కొనియాడారు. బుధవారం తంబళ్లపల్లె టిడిపి రథసారథి దాసరపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్లో ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు,కార్యకర్తలు ఎన్టీఆర్ అమర్ రహే, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, జయచంద్రారెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలని నినాదాలు, బాణసంచా పేలుళ్ల తో క్రాస్ రోడ్డు మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్దమ్మ, రామ లక్ష్మమ్మ, బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర,క్లస్టర్ ఇన్చార్జి లు బేరి శ్రీనివాసులు, బిఎంఆర్, కాలా నారాయణ, మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, పురుషోత్తం, నరసింహులు, దండువారిపల్లి రమణ, సుధాకర్ రెడ్డి, సామి రెడ్డి, కోటకొండ రాజేష్, చిన్న రెడ్డప్ప, రేణుమాకులపల్లి రాధాశెట్టి, నిజాముద్దీన్, సురేంద్ర, నరసింహులు నాయుడు, ఆదిరెడ్డి, సోమశేఖర్, ఆనంద్, శివరాం ,రమణ, అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నక చంద్ర మోహన్, మధూకర్ రెడ్డి,శంకర్ రెడ్డి,ఉప్పు వెంకటరమణ, చందు నాయక్, శివకృష్ణ, జగదీశ్వర్, శ్రీనివాసులు, వెంకటరమణారెడ్డి, నాగేంద్ర నాయుడు, జైపాల్ నాయుడు, రెడ్డప్ప నాయుడు, రాము, బిజెపి అధ్యక్షుడు రమణ, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు, మైనార్టీ నాయకులు గులాం, అల్లావుద్దీన్, పీర్ల మాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దద్దమ్మ రాజకీయాలు చేస్తున్న టీడీపీ

**పులివెందుల,మే28, ప్రభాత వార్త:**



పులివెందుల ప్రజల,వైకాపా అభిమానుల మనోభావాలు దెబ్బ తినేలా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి టీడీపీ శ్రేణులు పచ్చ తోరణాలు కట్టి అవమానించారని ఇది ఏమాత్రం తగదని వైఎస్ఆర్ కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. స్థానిక జగన్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో మహానాడు నిర్వహిస్తుండటంతో రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అని వారి ఆశలు అన్ని ఆడియాలు అయ్యాయని అన్నారు. రాయలసీమ అభివృద్ధి గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించలేదు అని కేవలం వారి గొప్పలు చెప్పుకోవడానికి మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డినీ విమర్శించ దానికి కోట్ల రూపాయల ఖర్చు చేసి టెంట్లు వేయడం జరిగిందన్నారు. చేసిన తప్పులు ఇప్పటికైనా తెలుసు కోండి.పులివెందుల లో వైయస్ విగ్రహాలు చుట్టు కట్టిన తోరణాలు తొలగించాలని మున్సిపల్ ,పోలీస్ అధికారులకు తెలిపామని కానీ వారు ఒకరి మీద ఒకరు చెప్పు కుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ, పులివెందుల డియస్పీ కి తెలిపాం అని ఇప్పటి వరకు పోలీసులు స్పందించలేదన్నారు. కావాలనే రెచ్చగొట్టే విధంగా వైయస్ ను అగౌరవ పరిచే విధంగా తోరణాలు కట్టారు అని ఇప్పటికైనా టీడీపీ శ్రేణులు చేసిన తప్పిదాన్ని సరిచేసుకోవాలి అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య,చంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ కీర్తి చిరస్థాయిగా నిలిచి పోతుంది




**నిమ్మనపల్లి మే 28 ప్రభాతవార్త**

ప్రపంచంలో సూర్యచంద్రాదులు ఉన్నంతకాలం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని నిమ్మనపల్లి కూడలి నందు తారక రామారావు జయంతి వేడుకలను టిడిపి శ్రేణులతో కలిసి జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ తన అద్భుత నటన,సుపరిపాలనతో దేశ ప్రజల దృష్టిని ఆకర్షించిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు,రాజ్యాధికారం,ఆస్తిలో మహిళలకు సమాన వాటా,రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి విధానాలను తీసుకొచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ మహిళా నాయకురాలు విజయమ్మ, రామచంద్ర నాయుడు, మల్లికార్జున, రమేష్, రాజన్న, శేఖర్, మదన మోహన్, వినోద్, విద్యాసాగర్, హరిబాబు, పసుపు పొడి రవి,కొండప్ప మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం

**రామాపురం మే 27. ప్రభాతవార్త**



మహిళలకు కిషోర్ బాలికలకు నెలసరి రుతుక్రమం సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని హెల్త్ కౌన్సిలర్ నోడల్ అధికారి పి రవీంద్రబాబు పేర్కొన్నారు. మండలంలోని శుద్ధ మల్ల పంచాయతీ లోని ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం రుతుక్రమం ఆరోగ్య పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా కార్యక్ర మంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టిన మేస్టివల్ హైజిన్ స్కీం మహిళల కు బాలికల వ్యక్తిగత పరిశుభ్రతకు ఎంతో ఉపయోగమున్నారు ఈ పథకం గురించి గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది తెలియపరచాలన్నారు ఈ పథకం ముఖ్య ఉద్దేశం మహిళలు నెలవారి సమయంలో హైజీన్ ప్యాడ్ల వినియోగాన్ని ప్రోత్సహించడం నెలవారీ గురించి అపోహలను తొలగించడం పాఠశాలకు వెళ్లే బాలికల నల్ల వారి స్వచ్చత గురించి అవగాహన కల్పించడం అందరికీ అందుబాటులో ఉండే ధరలలో శానిటరీ న్యాప్ కిన్లు ఇవ్వడం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది ఏఎన్ఎం ప్రమీల ఆశ వర్కర్లు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## భారతరత్న ఇవ్వడం తెలుగు వారందరినీ గౌరవించడమే




**రాయచోటి, మే 28 ప్రభాతవార్త**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని, ఆయనకు భారతరత్న ఇవ్వడం తెలుగు వారందరినీ గౌరవించడమేనని జిల్లా డిఆర్ఓ మధుసూదనరావు పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జన్మ దినం సందర్భంగా బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు తెలుగువారిని గుర్తించేవారు లేరని మనల్ని మద్రాసీలని పిలిచే పారని ఆ దశ నుండి తెలుగు వారందరికీ గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావన్నారు. ఆయన తెలుగు భాషకు తెలుగువారికి ఎంతో ప్రాధాన్యతని ఇచ్చారని పోటీ పరీక్షలలో ఐదు శాతం మార్కులను తెలుగు మీడియం చదివే వారికి కలిపే వారన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అలరించారు. ఈ సమావేశంలో రాయచోటి తాసిల్దార్ నరసింహకుమార్, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ క్రాంతి కుమార్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రెడ్డప్ప రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతపై అవగాహన ర్యాలీ

**ముద్దనూరు, మే 28, ప్రభాతవార్త:**




ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యాధి కారులు శ్రీకాంత్, నాగార్జున్ ఆధ్వర్యంలో బుధవారం రుతు క్రమం, ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమం పై పట్టణంలో మరియు యామవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యా ధి కారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 28వతేది రుతు క్రమం ఆరోగ్యం, పరిశుభ్రత కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, శరీరాన్ని పరిశుభ్రముగా ఉంచుకోవాలని, చేతులు శుభ్రం గా సబ్బుతో కడుక్కోవడం, ప్రతిరోజు స్నానం చేయాలి, శానిటరీ నాప్కిన్స్ వాడాలి అని తెలిపారు. పరి శుభ్రత పాటిస్తే ఆనందం మన సొంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ శోభా కుమారి, స్టాఫ్ నర్స్ రమాదేవి,ఫార్మాసిస్ట్ జగదీశ్, వైద్య సిబ్బంది ఓబులేష్, అపర్ణ రమాదేవి ఇందిరమ్మ, ఆశా కార్య కర్తలు పద్మావతి, భారతి, నర్సింగ్ విద్యా ర్థులు, ఏఎన్ఎం ఏసుదాస్ కుమారి ఆశా కార్యకర్త మేరీ, స్టాఫ్ నర్సులు, పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**మదనపల్లి మే 28 ప్రభాతవార్త**

కడపలో రెండో రోజు బుధవారం జరిగిన మహానాడు కార్యక్రమానికి మదనపల్లి నుంచి తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో గత రెండు రోజులగా మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. చివరి రోజు గురువారం జరగనున్న మహానాడు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు. రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఏ మస్తాన్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ ల ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు మహానాడుకు తరలి వెళ్లారు. మహానాడు సభ ప్రాంగణంలో వివిధ నాయకులతో సెల్ఫీ ఫోటోలు దిగి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.



మహానాడుకు తరలి వెళ్లిన నాయకులు

## దోపిడీపై చర్యలు ఏవి?

**ఎడ్యుకేషన్ మే 28 ప్రభాతవార్త ః**




జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు దోపిడినే అరికట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్, పి.ఎస్.యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, వై.ఎస్.ఆర్.యూ జిల్లా అధ్యక్షులు సాయి దత్త, పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఏ.ఐ.బి. ఎస్.ఎస్.జిల్లా కార్యదర్శి జగన్ నాయక్, ఏ ఎస్ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓబయ్య లు మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తూ నిషేధిత పేర్లతో ప్రచారం చేస్తూ, అక్రమ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. పాఠశాలలకు ముందు వెనుక ఇంటర్నేషనల్, ఒలంపి యాడ్, టెక్నో, ఈ టెక్నో, కాన్సెప్ట్, ఐఐటి, సైనిక్, పబ్లిక్ వంటి పేర్లతో బహి రంగంగా ఫ్లెక్సీలు వేసుకొని ప్రచారం నిర్వహిస్తూ వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్, పి.ఎస్.యు జిల్లా కార్యదర్శి గోపి, వైయస్సార్.ఎస్.యూ నగర అధ్యక్షులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర

**గాలివీడు, మే 28(ప్రభాతవార్త):**

నూలివీడు పంచాయతీ నాగూరువాండ్లపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర నేటి నుంచి పూర్తి స్థాయిలో జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మొలకల పౌర్ణమి తర్వాత వచ్చే అమావాస్య రోజు నుంచి తిరుణాల ప్రారంభమవుతుందని అందులో భాగంగా మంగళ, బుధ వారాలలో అమ్మవారు నూలివీడు గ్రామంలో ఊరేగింపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గురువారం రాత్రికి అమ్మవారి నిండు తిరుణాల జరుగుతుందని శుక్రవారం ఉదయం గ్రామ ప్రజలు బోనాలను పట్టి అమ్మవారికి మొక్కుబడులను తీర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తిరుణాల కు చుట్టుపక్కల గ్రామాలతో పాటు మండలాల ప్రజలు అత్యధికంగా తరలి రానున్నట్లు పేర్కొన్నారు.



## రెండో రోజు మహానాడుకు తెలుగు తమ్ముళ్లు

**పెద్దమండెం మే 28 ప్రధాత వార్త**

రెండవ రోజు కడపలో జరుగుతున్న మహానాడు సభకు పెద్దమండెం మండలం నుండి సిద్దవరం శివపురం బండమీదపల్లి వెలిగిల్లు వడ్డేపల్లి కలుచర్ల నుండి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జై చంద్రారెడ్డి పలు వాహనాలను కార్యకర్తలకు సమకూర్చి ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క నాయకుడు మహానాడుకు హాజరుకావాలని తెలియజేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల మాజీ టిడిపి అధ్యక్షుడు సిద్దవరం ప్రసాద్ అన్నారు దీంతో కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లడానికి ముందుకు రావడం జరిగిందన్నారు వీటి కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి మహానాడు సభకు వెళుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు తరలి వెళ్లారు.



## చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో భోజనం వసతి

సిద్దవటం మే 28 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపల్లి గ్రామం, సాయిబాబా గుడి సమీప మైదాన ప్రాంతంలో గురువారం ఉదయం 10 గంటల నుండి మహానాడుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు భోజన వసతి సమకూర్చారు ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి బుధవారం మాట్లాడుతూ నాడు వైసీపీ ప్రభుత్వం అరాచకమైన దుర్మార్గపు పాలనలో పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను పూర్తిగా తొలగించి పేదల కడుపు కొట్టిందని మహానాడు సందర్భంగా అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు జగన్మోహన్రాజు ఆధ్వర్యంలో భోజనం పెడుతున్నామని అన్నం పెట్టే పార్టీ కూటమి పార్టీ అని దుర్మార్గపు పాలన పార్టీ వైసిపి పార్టీ అని ఆయన మండిపడ్డారు



















## నామమాత్రంగా మండల సమావేశం

సిద్దవటం మే 28 ప్రభాతవార్త



మండల పరిషత్ సర్వ సభ సమావేశం ఎంపీ డీఓ కార్యాలయం సభ భవనంలో మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన బుధవారం జరిగిన మండల సమావేశం నామమాత్రంగా జరిగింది. ఈ సందర్భంగా పి.ఆర్ ఏఈ నాగరాజు రూ. 18 లక్షల నిధులతో పి. కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిదిలోని గ్రామాలల్లో సీసీరోడ్లు వేశామని చెప్పడంతో ఎంపీటీసీ సభ్యులు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, చంద్రశేఖర్రెడ్డి లు నిధులన్నీ ఒక పంచాయతీకేనా ఇక మండలంలో గ్రామ పంచాయతీలు లేవాఅని సభ దృష్టికీ తీసుకొచ్చారు. మీరు వర్కులు వద్దనారంట కదా అని ఎంపీడీఓ ఫణిరాజకుమారి అంటే ఎవరు చెప్పిందని ఎంపీటీసీలు అనడంతో ఎంపీపీ కొడుకు చంద్ర అనడంతో అతనెవరు మాకు అని ఎంపీటీసీలు మండిపడ్డారు. ఈ సమావేశానికి రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు గైరుహాజరైయ్యారు. అలాగే సిద్దవటం మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గాను ఒక నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్రెడ్డి మాత్రమే సమావేశానికి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణిరాజకుమారి, సిద్ధవటం సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్, మాధవరం పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ శ్రీవిద్య, పి. కొత్తపల్లె పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ రంగలక్ష్మి, పశువైద్యాధికిరా శివశంకర్, ఉపాధి ఏపీఓ నరసింహులు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ గురుప్రసాద్. ఎంఈఓ2 అరుణ, ఈఓపీఆర్డీ మెహతాబ్ యాస్మిన్, ఐసీడీఎస్ సూపర్వేజర్లు శ్రీవిద్య, వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లను ఆకస్మిక తనిఖీ



రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి బుధవారం రాజంపేటలో సినిమా థియేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సినిమా థియేటర్లలో మౌలిక వసతులను పరిశీలించారు. సక్రమంగా లేని చోట వార్నింగ్ ఇచ్చారు. భవిష్యత్తులో మౌలిక వసతుల విషయంలో ఎలాంటి పొరపాటు జరిగినా సహించమని స్పష్టం చేశారు. సబ్ కలెక్టర్ వెంట రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సాగునీటిపై చర్చకు సిద్ధమా..

కడప కార్పొరేషన్, మే28 ప్రభాతవార్త:



గత 50 ఏళ్లుగా వైయస్సార్ కుటుంబ పెద్దలు పులివెందుల రాజకీయాలను శాసిస్తున్నారని, పది సంవత్సరాలు అధికార పీఠంలో ఉన్నా పులివెందులతో పాటుగా దీమకు అభివృద్ధి చేయలేదని, సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి (వాసు) విమర్శించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం లోనూ, అభివృద్ధి విషయంలో గానీ, టిడిపి అధికారంలో ఉండగా జరిగిందా.. లేదా వైయస్సార్ కుటుంబ పెద్దలు అధికారంలో ఉండగా జరిగిందా అనే విషయంపై చర్చకు రావాలని వైసిపి అధినేత వైయస్. జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు. కడప గడపలో జరుగుతున్న రెండవ రోజు మహానాడులో ప్రజలను ఉద్దేశించి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతిని అధికారకంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు మహానాడులో ప్రకటించడంపై కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తిరుమలలో కొలువైన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం ఉత్తర ప్రాంతం నుంచి వెళ్లే భక్తులు మొదటగా కడప లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వెళ్లటం సాంప్రదాయం.. దీన్ని కొనసాగిస్తూ కడప కడపను వైయస్సార్ కడప జిల్లాగా నామకరణం చేయడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ఆనాడు తెలుగు గంగ, జీఎన్ ఎస్ఎస్, ఎస్సార్ బీసీ వంటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ శ్రీకారం చుడితే.. వాటిని పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. జగన్ పాలనలో డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు కడప జిల్లా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అందుకే రాయలసీమలో 52 సీట్లు గాను 45 సీట్లు కూటమి గెలుచుకుందని గుర్తు చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో 10 సీట్లు ప్రజలు అందించాలని చెప్పారు. జగన్ సీమకు అన్యాయం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ 72 శాతం పనులను సీఎం చంద్రబాబు నాయుడు పూర్తి చేశారని పేర్కొన్నారు. అదే జగన్ పాలనలో పోలవరాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే కృష్ణా డెల్టాకు 200 టిఎంసిల తరలిస్తారని తద్వారా..కర్నూలు శ్రీశైలం జలాశయం ద్వారా కృష్ణాజిల్లాలో రాయలసీమకు తరలించి సస్యశ్యామలం అవుతుందని, రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు.

## పీఆర్సీ అమలుకు కృషి చేసినందున కృతజ్ఞతలు

జమ్మలమడుగు, మే 28, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డీఏవీ పాఠశాలలో గత నాలుగేళ్లుగా అమలు కాకుండా ఉన్న 11వ పీఆర్సీ విషయం జమ్మలమడుగు శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డిల దృష్టికి తీసుకెళ్లగానే ఏపీజెన్‌కో సంబంధిత అధికారులతో మాట్లాడి పీఆర్సీని అమలు చేసేలా కృషి చేశారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డీఏవీ పాఠశాలల ఉపాధ్యాయులు అమితానందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఈ ఫైలును అడుగడుగునా ముందుకు నడిచేలా కృషి చేసిన ఒంటేరు శ్రీనివాసులురెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జమ్మలమడుగు డిపోను సందర్శించిన కార్యనిర్వాహక దర్శకుడు

జమ్మలమడుగు, మే 28, ప్రభాతవార్త:

జమ్మలమడుగు డిపోను బుధవారం విజయవాడ కార్యనిర్వాహక దర్శకుడు (ఆర్) ఎ.అప్పలరాజు, ఎంతః సందర్శించారు. జమ్మలమడుగు డిపో మేనేజర్ పీవీ ప్రవీన్ మర్యాదపూర్వకంఠ పూల బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం గ్యారేజీ, బస్ స్టేషన్ పరిశీలించారు. అలాగే ఈపీకే, ఓఆర్, కార్గో, సమయపాలన మరియు ప్రయాణికులకు అందించే సదుపాయాల పనితీరును సమీక్షించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు, గ్యారేజీ ఇన్‌ఛార్జి కంబగిరి స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



## 1800 వాహనాల్లో జన సమీకరణ

జగన్మోహన్ రాజు వెల్లడి



రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త

నేడు మహానాడు వేడుకలకు రాజంపేట నియోజకవర్గం నుంచి 18 వాహనాలలో పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్రాజు వెల్లడించారు. బుధవారం రాజంపేటలోని పార్లమెంట్ కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గం పరిశీలకుడు చిలకలూరిపేట ఎమ్మెల్యే ,పార్టీ సీనియర్ నేత పత్తిపాటి పుల్లారావుతో కలిసి జన సమీకరణ పై చర్చించారు. మండలాలు వారిగా, పంచాయతీల వారీగా, బూత్ కమిటీల వారీగా జన సమీకరణ బాధ్యులతో చర్చించారు. మహానాడుకు తల్లి వచ్చే పార్టీ నాయకులు కార్యకర్తలకు అభిమానులకు అందరికీ భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు 350 బస్సుల్లో తరలి వెళ్లే అభిమానులకు బస్సులోనే భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే 1350 సుమోలు, కార్లు, వ్యాన్లలో వెళ్లే కార్యకర్తలకు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భాకరాపేట సమీపంలో మహానాడుకు తరలి వెళ్లే అందరికీ భోజన ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేస్తున్నట్లు చెప్పారు. జన సమీకరణ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

## విజయవంతంగా మినీ యోగాంధ్ర



పీలేరులో మినీ యోగ డే ఆచరిస్తున్న అధికారులు, ఉద్యోగులు

పీలేరు మే 28 ప్రభాతవార్త :

పీలేరులో మినీయోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా ఇచ్చారు. పీలేరు మండల ప్రభుత్వ అధికారులు మండల వ్యాప్తంగా ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పిస్తూ బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం యోగా డెమోలు, యోగా కాంపిటీషన్స్ నిర్వహించారు. మండల తహశీల్దారు భీమేశ్వరరావు, ఎంపీడీవో శివశంకర్, పంచాయతీ ఈవో గురుమోహన్, డిప్యూటీ ఎంపీడీవో లతీఫ్ ఖాన్ కార్యక్రమ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరికి అవసరమని, దీన్ని జీవనశైలిలో ఓ భాగంగా తీసుకుంటే మందులకు డబ్బులు వెచ్చించాల్సిన అవసరం ఉండదని అన్నారు. యోగ సాధనతో అనేక రకాల రోగాలను నియంత్రించవచ్చని తెలిపారు. అలాగే యోగా థెరపిస్ట్ డాక్టర్ పివి ఎస్ లక్ష్మీ సుధాకర్ దంపతులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తాము గత 25 ఏళ్లుగా యోగమార్గంలో ఉంటూ ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో యోగా కేంద్రాలను ఏర్పాటుచేసి, పలువురికి యోగాపై అవగాహన కల్పించి, వారిని సంపూర్ణ ఆరోగ్యానికి దగ్గర చేసినట్లు తెలియజేశారు. ఇప్పుడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు చేశారు. పీలేరులో తాము గత 10 సంవత్సరాలుగా తమ సొంత నిధులతో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను విజయవంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం ప్రభుత్వం నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## హెచ్ఐవి అంటువ్యాధి కాదు...

పీలేరు మే 28 ప్రభాతవార్త :



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

హెచ్ఐవి అంటువ్యాధి కాదని, అది అంటించుకునే వ్యాధి అని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, పీలేరు కోర్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన లేమితో కొందరు ఈ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో ఐసిటిసి కౌన్సిలర్లు రవి, మోహన్ మురళి, కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ సుమలత ఔట్ రీచ్ వర్కర్లు హసీనా, రాజమ్మ, శైలజ, కళాకారులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి ఎస్టీ సంఘ అధ్యక్షులుగా మునేంద్ర (కాలనీ చిన్న)

పీలేరు మే 28 ప్రభాతవార్త :



నూతనంగా ఏర్పాటుచేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాలు కులాల విభాగాల అధ్యక్షులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పీలేరు మండల ఎస్టీ సంఘం అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని పీలేరుకు చెందిన ఎస్టీ నాయకులు మునేంద్ర అలియాస్ చిన్న తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కనుసన్నులతో పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పీలేరు మండల ఎస్టీ సంఘం అధ్యక్షులుగా నియమించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు పార్టీ నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలములో ఉన్న ఎస్టీ సంఘాల కులాల నాయకులకు అనుక్షణం అందుబాటులో ఉండి వారి సమస్యలపై అవగాహన కల్పించుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.






















మహానాడు
తెలుగుదేశం
పిలుస్తోంది
రా... కదలిరా...
తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి
చాటి... వికసిత్ స్వర్ణాంధ్రప్రదేశ్
లక్ష్యంతో... ఆంధ్ర రాష్ట్ర సమగ్రాభివృద్ధి
ధ్యేయంగా... దేశం గర్వించేలా
రాజధాని అమరావతికి AI
జోడించి... ప్రపంచమంతా "ఆంధ్ర"
వైపు చూసేలా
'క్వాంటం వ్యాలీ' రప్పించి...
ఉత్తరాంధ్రలో "వైజాగ్"ను "IT"కి
చిరునామాగా మార్చి...
వెనుకబడిన రాయలసీమలో
యాపిల్ ఎలక్ట్రానిక్ సిటీ,
రక్షణ హబ్ రప్పించి...
నిన్న పోలవరం నేడు...
బనకచర్ల పథకాలతో...
అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా
మార్చే దిశగా అహర్నిశలు
కృషి చేస్తున్న... నిత్య శ్రామికుడు,
నిత్య స్వాప్నికుడు...
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబు
నాయుడు గారు
మహానాడు లో 15వ సారి
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా
ఏకగ్రీవంగా ఎన్నికైన
శుభవేళ హార్థిక శుభాకాంక్షలు...
కడపకు విచ్చేసిన శుభ సందర్భంగా
స్వాగత సుమాంజలులు...
మీ ఆత్మీయ సేవకుడు
చమర్తి జగన్‌మోహన్ రాజు
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,
అన్నమయ్య జిల్లా.



















## పోలీసుల అదుపులో మున్సిపల్ చైర్మన్ తో పాటు 11 మంది వైసీపీ నాయకులు

**పులివెందుల, మే 28,ప్రభాత వార్త:**
మహానాడు సందర్భంగా పట్టణంలోని పార్నపల్లి రింగు రోడ్డు లోని వైయస్సార్ విగ్రహము దగ్గర టిడిపి జెండాలు , తోరణాలు టిడిపి నాయకులు కట్టడం జరిగింది. బుధవారం వైసీపీ నాయకులు చించి వేసి కాళ్ల తో తొక్కి అవమానించారని టిడిపి నాయకుల ఫిర్యాదు తో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తో పాటు 11 మంది నీ పోలీసులు అదుపులోనికి తీసుకొని విచారణ చేస్తున్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి రాత్రి 9:30 గంటలకు పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎందుకు అదుపులోకి తీసుకున్నారని డీఎస్పీ తో మాట్లాడటం జరిగింది. వారిని విడుదల చేయాలని కోరారు. విచారించిన తర్వాత విడుదల చేస్తానని డిఎస్పి చెప్పడంతో ఎంపీ స్టేషన్ నుంచి వెళ్లిపోవడం జరిగింది.

## యోగా శిక్షణ లో మాస్టర్ ట్రైనర్ రాధా రాణి..

**సుండుపల్లె, మే28, ప్రభాతవార్త:**



యోగా సాధనలో లో భాగంగా నిర్వహిస్తున్న యోగా తరగతులలో మాస్టర్ ట్రైనర్, సుండు పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాధా రాణి ఓపిక అభినందనీయమని ఎంపీడీఓ సుధాకర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన యోగా సాధనలో మాస్టర్ ట్రైనర్ రాధారాణి నీ ఎంపీడీఓ సుధాకర రెడ్డి, ఎం ఈ ఓ రవీంద్ర నాయక్ లు అధికారులతో కలిసి శాలువా కప్పి సన్మానించి ఆమె సేవలను అభినందించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజులుగా సుండుపల్లెలో జిల్లా కలెక్టరు ఆదేశాలతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు సి బ్బందికి యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

## సినిమా థియేటర్లు తనిఖీ చేసిన తహశీల్దారు

**పీలేరు మే 28 ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు పీలేరు పట్టణంలోని సినిమా థియేటర్లను తనిఖీ చేసినట్లు తహశీల్దారు భీమేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక జీవి సిఎస్ఆర్, సిఎస్ఎన్, ఎస్.వి. మహల్ థియేటర్ల ఆకస్మిక తనిఖీ జరిగింది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు థియేటర్ల రికార్డులు, థియేటర్లలోని వసతులు, థియేటర్ల లైసెన్సు, క్యాంటిన్లలోని తినుబండారాల ధరలు, తదితరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సిద్దయ్య, రెడ్డి శేఖర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి

**తంబళ్లపల్లె మే 28 ప్రభాతవార్తః**



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచనల మేరకు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ థామస్ రాజా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు జాతి పితామహుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన తెలుగుజాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మహిళా నాయకురాలు సిద్ధమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, నాగేంద్ర నాయుడు, నరేంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ శంకర, దండువారిపల్లి కాంట్రాక్టర్ రమణ, బిజెపి మండల అధ్యక్షుడు రమణ, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు, గోపి దిన్నె వెంకటరమణ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ఆఫీస్ సబార్డినేట్ ఖయ్యూం, కంప్యూటర్ ఆపరేటర్ ఆయేషా, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి చక్రవర్తిపై ఆధారాలతో సహా నిరూపించాం..

**కడప కార్పొరేషన్, మే 28 ప్రభాతవార్త:**



కడప జిల్లా కేంద్రమైన కడప నగరం వైకాపా హాయంలో ఎటువంటి అభివృద్ధి లేదు.. కడప నగరవాసులు ప్రశాంతతను కోల్పోయారని, వ్యాపారాలు సక్రమంగా చేసుకోలేని దుస్థితి ఉండేదని..! టిడిపి అధికారంలోకి వచ్చాక సామాన్య ప్రజానీకం హాయిగా ఉన్నారని, ప్రశాంతంగా వ్యాపారం చేసుకుంటున్నారని కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి అన్నారు. బుధవారం కడప మహానాడు లో పాత్రికేయులతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడారు. కడప కార్పొరేషన్ ను వైసిపి నాయకులు గుప్పెట్లో పెట్టుకుని అవినీతి చేశారని మండిపడ్డారు. కార్పొరేషన్ ఏర్పడ్డాక కడప ను సింగపూర్ చేస్తానని వాగ్దానాలు చేశారన్నారు. దశాబ్దం కాలంగా నగరపాలక సంస్థను కబంద హస్తాలలో ఉంచుకొని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కడప కార్పొరేషన్ లో కుక్క పిల్లలకు ఇచ్చే మందుల విషయములో, ఆపరేషన్ విషయంలో రూ.20 లక్షల దోప్పేసారని అవినీతి చక్రవర్తిని ఆరోపించారు. ఆధారాలతో సహా అవినీతిని నిరూపించి ప్రజల ముందు నిలబెట్టామని తెలిపారు. కడపలో పండుగ వాతావరణం ఉందని, ఈ తరుణంలో వైఎస్ఆర్ విగ్రహానికి జెండాలు కట్టారని.. ఇది పెద్ద తప్పుగా అంజాద్ భాషా, వైకాపా నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఎన్టీఆర్ విగ్రహానికి వైకాపా జెండాలు కట్టారని గుర్తు చేశారు. గురువిందా గింజ సామెతను గుర్తు చేస్తూ ఒకవేలు మా వైపు చూపిస్తే.. మీ వైపు నాలువెళ్ళు చూపిస్తున్నాయని ఎద్దేవా చేశారు.

## మహానాడుకు పసుపు సైనికులు కదలి రావాలి..!

**మైదుకూరు, మే 28, ప్రభాతవార్త:**
నియోజకవర్గ తెదేపా నాయకులకు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులకు కడపలో జరిగే మహానాడుకు పసుపు సైనికులు అంతా కదలి రావాలని నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, టిటిడి మాజీ చైర్మన్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. రేపటి రోజున 29/05/2025 గురువారం కడప నందు మహానాడు భారీ బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి గ్రామం నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలియజేస్తూ మరింత సమాచారం కొరకు మండల అధ్యక్షులను సంప్రదించాలని అంతేకాకుండా నియోజకవర్గ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు , పార్టీ అభిమానులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిగా తరలి వచ్చి కడప మహానాడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్ర నాయకులను కలిసిన టీడీపీ నాయకులు

**దువ్వూరు, మే 28, ప్రభాతవార్త:**
కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో రెండవ రోజు మండల టీడీపీ కన్వీనర్ వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర టీడీపీ నాయకులను మండల టీడీపీ నాయకులు కలిశారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే ఎరపతి నాయుడు అలాగే వివిధ శాఖల మంత్రులను మండల టీడీపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రులతో మండలంలో ఉన్న వివిధ సమస్యలను గురించి వారికి తెలియజేశారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. మంత్రులను కలిసిన వారిలో రామాపురంకు చెందిన రఘునాధ నాయుడు, దువ్వూరుకు చెందిన టీడీపీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## డివైడర్ ను ఢీకొన్న కారుత్రుటిలో తప్పిన ప్రమాదం

**చిన్నమండెం మే 28 ప్రభాతవార్త:**
మండలంలోని దేవపట్ల రోడ్డు క్రాస్ వద్ద మదనపల్లి రాయచోటి ప్రధాన రహదారిలో బుధవారం కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్ ను ఢీకొంది ఈ ఘటనలో త్రుటిలో ప్రమాదం తప్పింది. బెంగళూరు నుండి రాయచోటి వైపు వెళుతూ తెల్లవారుజామున డివైడర్‌ను ఢీ కొట్టి మధ్యలో ఉన్న కడ్డీలపై గాలిలో నిలబడింది. ఆ సమయంలో కారు లో డ్రైవర్ ఒక్కరే ఉండటంతో పెనుప్రమాదం తప్పింది. అందులో ఉన్న డ్రైవర్ కు ఏలాంటి ప్రమాదం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**వేంపల్లె : మే 28 (ప్రభాత వార్త)**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఆ పార్టీ నాయకులు బుధవారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్, కడప జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని జయరామి రెడ్డి స్వగృహం లో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ , అరకు ఇంచార్జ్ సిరివెరి దొన్ను దొర, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మొగిలి కల్లయ్య , పోలవరం మహిళ ఎస్టీ నాయకురాలు కోవాసు జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ , పల్ల సాగర్ రెడ్డి తదితరులు కలిసి నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మూడు రోజులుగా మహానాడు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. అనంతరం మహానాడు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చౌదరి, చంద్రశేఖర్ , కృష్ణా నాయక్, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, (బుజ్జి). ఆదిత్య రెడ్డి, నంభూరి సుదర్శన్, కమటం హరికుమార్ రెడ్డి , అశోక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ద్రౌపది కల్యాణం

**పీలేరు మే 28 ప్రభాతవార్త :**
పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నిర్వహిస్తున్న పంచమవేద మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం ద్రౌపది కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. సాయంత్రం మహాభారత యజ్ఞం వద్ద ద్రౌపది అమ్మవారు, పంచ పాండవుల విగ్రహాలను వధూవరులుగా అలంకరించారు. మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రాలతో ద్రౌపది కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఉభయదారులు శివగణేష్ గ్రూప్స్ యజమానులు భక్తిశ్రద్ధలతో కల్యాణం జరిపించారు. మధ్యాహ్నం భాగవతారిణి జ్యోత్స్న ద్రౌపది కల్యాణం ఘట్టంపై హరికథాగానం చేశారు. రాత్రి ద్రౌపతి కల్యాణం నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలతో యువత ముందుకు వెళ్లాలి

**పీలేరు మే 28 ప్రభాతవార్త :**



ఎన్టీఆర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని స్థానిక శ్రీ నల్లవీరగంగాభవాని ఆలయ ధర్మకర్త మొర్రం రెడ్డి రాంకుమార్రెడ్డి అన్నారు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీకళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1988లో వాల్మీకిపురం పట్టణంలో డిగ్రీకళాశాల లేదన్న విషయాన్ని అప్పట్లో ఎన్టీఆర్ దృష్టికి తీసుకుపోవడంతో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలోపెట్టుకుని అప్పట్లో ఎన్టీఆర్ వాల్మీకిపురంలో ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, భాజపా నాయకులు విష్ణు చైతన్య, ఆర్య వైశ్య సంఘం నాయకులు తబూల ఆనందశెట్టి, తెదేపా నాయకులు రాజగోపాల్, టమోటా రామచంద్ర, ఆదినారాయణ, మైనార్టీనాయకులు అబ్బుల్ ఖైదీం, జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు సీను, ప్రసాద్, సంతోష్, ప్రవీణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి

**పీలేరు మే 28 ప్రభాతవార్త :**
తెలుగు ప్రజల అభిమాన నటుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను పీలేరులో ఘనంగా నిర్వహించారు. బుధవారం దివంగత నేత జయంతిని పురస్కరించుకుని స్థానిక ఏపిడిఓ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, మహిళల విద్యాభివృద్ధికి ఎన్నో పథకాలను తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివ శంకర్, పంచాయితీ ఈవో గురు మోహన్, డిప్యూటీ ఎంపీడీవో లతీఫ్ ఖాన్, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కలికిరి, మే 28, ప్రభాతవార్త:**
కలికిరి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు మాజీ సీఎం తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు నిర్వహించారు. మండలం ఇన్‌ఛార్జి ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వరీభాయ్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ ముజీబర్ రెహమాన్ ఆధ్వర్యంలోనూ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం దేవసేన ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ పర్యవేక్షించడంతో విజయవంతమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మంజుల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

















అంగరంగ వైభవంగా, పసుపుదళం పులకించగా
తెలుగుదేశం మహావేడుక మహానాడు
మన తెలుగుజాతి ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్ని
యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన
యుగ పురుషుడు విశ్వవిఖ్యాత, నటరత్న పద్మశ్రీ
స్వర్గీయ నందమూరి తారక
రామారావు గారి జయంతి
సందర్భంగా వైభంగా జరుగుతున్న
ఈ పండుగకు తెలుగింటి ఆడపడుచులకు ,
అన్నతమ్ముళ్ళకు, అక్క చెల్లమ్మలు అందరికి
స్వాగతం
సుస్వాగతం
మహానాడుకి
స్వాగతం - సుస్వాగతం
మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి (రాముడు)
రవాణా, యువజన & క్రీడలు శాఖ మంత్రి , ఆంధ్రప్రదేశ్


తెలుగు ప్రజల మహాపండుగ 'మహానాడు' తెలుగుదేశం పిలుస్తోంది... రా కదలిరా...!!! కడప
కడపలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా
జరుగుతున్న తెలుగుదేశం పార్టీ
మహాపండుగ మహానాడు కు విచ్చేసిన ప్రియతమ
ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
రాష్ట్ర ఐటి శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ గారికి,
రాష్ట్ర మంత్రులు, తెలుగుదేశం రాష్ట్ర పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు
ప్రజలకు స్వాగతం... సుస్వాగతం...
దొంతం శివప్రసాద్ (శివ)
టిడిపి యువ నాయకుడు
రాజంపేట.
గొల్లపూటి శివన్నారాయణ చౌదరి
కమ్మసంఘం అన్నమయ్య
జిల్లా అధ్యక్షుడు


మహానాడు బహిరంగ సభకు
స్వాగతం... సుస్వాగతం
అంగరంగ వైభవంగా,
పసుపుదళం పులకించగా
తెలుగుదేశం మహావేడుక
మహానాడు మన తెలుగుజాతి
ఔన్నత్యాన్ని చాటి చెప్పిన
యుగ పురుషుడు
విశ్వవిఖ్యాత నటరత్న పద్మశ్రీ స్వర్గీయ
నందమూరి తారక రామారావు గారి
జయంతి సందర్భంగా
వైభవంగా జరుగుతున్న ఈ
పండుగ బహిరంగ సభకు
తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగింటి
ఆడపడుచులకు, అన్నతమ్ముళ్ళకు,
అక్కచెల్లెమ్మలు అందరికీ
స్వాగతం... సుస్వాగతం...
మహానాడు
కె. విజయమ్మ
మాజీ ఎమ్మెల్యే
బద్వేల్
కె. రితీష్ రెడ్డి
నియోజకవర్గ సమన్వయకర్త
బద్వేల్


మహానాడు బహిరంగ సభకు
స్వాగతం... సుస్వాగతం
మహానాడు
మణ్యం సుధాకర్ రెడ్డి
ఎ.ఓ., ఎస్.బి.వి.ఆర్. కాలేజి,
టిడిపి నాయకులు, బద్వేల్.
మేరెడ్డి శ్రీనివాసుల రెడ్డి
క్లాస్-1 కాంట్రాక్టర్,
జోగిరెడ్డిగారి పల్లె, బద్వేల్.
ఈగ వెంకట రమణారెడ్డి
ఎల్ఎస్‌పి డ్యాం చైర్మన్,
చెముడూరు, బద్వేల్.
గంగసాని వేణుగోపాల్ రెడ్డి
మాజీ టిడిపి అధ్యక్షులు,
రైల్వే కాంట్రాక్టర్
తిప్పనపల్లె, బద్వేల్.
పోకల మల్లేశ్వర్ రెడ్డి
సూపర్ క్లాస్-1 కాంట్రాక్టర్,
కొనసముద్రం, బద్వేల్.
ఈగ సుబ్బారెడ్డి
కాంట్రాక్టర్
చెముడూరు, బద్వేల్.
ఈగ సుమన్ రెడ్డి
క్లాస్-1 కాంట్రాక్టర్
చెముడూరు, బద్వేల్.